# లేవీయ యాజకత్వము యొక్క ఉద్దేశము

## The Purpose of the Levitical Priesthood

### ఉపోద్ఘాతము

దేవుడు లేవీయ యాజకత్వము కొరకు మెల్కీసెదెకు యాజకత్వక్రమమును విడిచిపెట్టుట చరిత్రలో ఆయన యొక్క మరొక ప్రధాన కదలికయైయున్నది. "మెల్కీ సెదెకు క్రమములో చేరిన ప్రధానయాజకుడని దేవునిచేత పిలువబడి" యేసుక్రీస్తు యాజకుడగువరకు ఇది తాత్కాలిక ఏర్పాటు (హెబ్రీ. 5:9, 10). యాకోబు సంతాన ములో అధికభాగము, ఐగుప్తులో బానిసలై ఉండగా, దేవుడు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో చేసిన నిబంధనలయందు తమ విశ్వాసమును కోల్పోయిరి. లేవీయ యాజకత్వపు చట్టవర్గము యొక్క ఉద్దేశము ఇశ్రాయేలీయులు తమ పాపములు ఎరిగియుండునట్లుచేయుట (రోమా 3:19, 20).

లేవీయ యాజకత్వము, ఇశ్రాయేలీయులను దేవుని పిల్లలుగా అభివృద్ధి చేయుటకు మెరుగుపరచబడినది కాదు (గలతీ. 3:19-22). వారి అపరాధములకు వారిని తప్పుపట్టు చట్టము క్రింద పిల్లలు అభివృద్ధి చెందరు (రోమా 3:19, 20; 5:13,14). దేవునికి ఇది తెలుసు కాబట్టి తలిదండ్రులు దీనిని ఎరగాలి. సఫలులైన తలిదండ్రులు, దేవుడు వారిని సృజించిన విధానములో మరియు ఆయన ఉద్దేశ ప్రకారము తమ పిల్లలను పెంచుతారు. "ఆ లేవీయులు యాజకులైయుండగా ప్రజలకు ధర్మశాస్త్రమియ్యబడెను గనుక ఆ యాజకులవలన సంపూర్ణసిద్ధి కలిగిన యెడల అహరోను క్రమములో చేరినవాడని చెప్పబడక మెల్కీసెదెకు క్రమము చొప్పున వేరొక యాజకుడు రావలసిన అవసరమేమి?" హెబ్రీ. 7:11. మెల్కీసెదెకు యాజకత్వమును పోలిన యాజకత్వ క్రమమునకు తిరిగి మార్చుటకు దేవునికి సరైన సమయము వచ్చువరకు, దేవునికి "ప్రథమ సంతానమైన" ఇశ్రాయేలీయులకు సంరక్షకునిగా మరియు గృహనిర్వాహకునిగా ఉండుట లేవీయయాజకత్వపు ఉద్దేశము (నిర్గమ. 4:22; గలతీ. 4:2). "ఆకాశమండలము గుండ వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము" హెబ్రీ. 4:14.

సృష్టి జరిగిన తరువాత, "జీవవృక్షము"నకు మానవజాతి హక్కును దేవుడు నిరోధించినప్పుడు ఆయన మొదటి ప్రధాన కదలిక జరిగినది. మానవజాతికి ఫలితము, భౌతిక మరియు ఆత్మీయ మరణములు (1 కొరింథీ. 15:22). భౌతిక మరణమునకు సంబంధించి ఆయన ఈ చర్య తీసికొనినాడు ఎందుకంటే, మంచి చెడులు ఎరుగు సామర్థ్యముతో భౌతిక శరీరములో నిత్యము జీవించుట మానవజాతికి నిరుపయోగమైన శ్రమ (ఆది. 3:22). "సూర్యుని క్రింద" డెబ్బై, ఎనబై సంవత్సరములు జీవించిన తరువాత మరణము ప్రజలకు ఆశీర్వాదము (కీర్తన. 90:10). వివాహ బంధములో ప్రజలు సంతానమును ఉత్పత్తి చేసి; పిల్లలను ఆరోగ్యకరమైన కుటుంబ వాతావరణ ములో పెంచి, వారిని ఆయన పిల్లలుగా అభివృద్ధి చేయుటకు కావలసినంత సమయ మున్నదని దేవుడు స్పష్టముగా అనుకొన్నాడు. ఆయన సృష్టికొరకైన దేవుని ఉద్దేశమును మానవుల భౌతిక మరణము కొట్టివేయదు. దేవుని కథలో నిత్యమైన ఇతివృత్తము ఏమంటే, పునరుత్థానము తరువాత క్రొత్త శరీరములో ఆయన పిల్లల ఆత్మలను నివసింపజేయుట (1 కొరింథీ. 15:50; ఫిలిప్పీ. 3:20, 21). మనము పరలోక సంబంధ మైన నూతన శరీరమును ధరించుకొని, పరలోకములోని దేవుని ఆత్మీయ పట్టణములో "జీవవృక్షము"నకు తిరిగి అనుమతింపబడతాము (రోమా 8:18-25; ప్రకటన 22:12-16).

లోకములోని సాతాను సంస్కృతి నుండి నోవహు అతని ఎనిమిదిమంది కుటుంబ సభ్యుల ఆత్మీయ/మానసిక పరిసరమును రక్షించుటకు లోకములో దేవుడు రెండవ ప్రధాన కదలికను జరిగించినాడు. (ఆది. 6:8; హెబ్రీ. 11:7). లోకములోని మిగిలిన ప్రజల నాయకులు, తలిదండ్రులు మరియు మిగిలిన ప్రజలందరు నోవహు కాలములో, దేవుని సహవాసము, నడిపింపు లేకుండ వారి "జీవితపు పెట్టె"లలో బంధింపబడినారు (ఆది. 6:1-7). మానవులను సృష్టించుట కొరకైన దేవుని ముందు నిర్ణయమునకు సాతాను ప్రజలు ఆటంకమయ్యారు. నోవహు అతని కుటుంబముపై వారి ప్రభావము దేవునియందు విశ్వాసముగల భూమిమీద చివరి కుటుంబమును తుడిచిపెట్టివేసేదే.

దేవుని మూడవ ప్రధాన కదలిక, ఇతర వంశములపై ఒక వంశమును గొప్ప చేయుట (ఆది. 12:1-3). దీని ఫలితము, ఒకటి ఇశ్రాయేలు వంశమయితే, మిగతా వంశములన్ని అన్యులుగా పిలువబడ్డారు (ఎఫెసీ. 2:11-13). అబ్రాహాము, శారా సంతానము ఇశ్రాయేలుగా గుర్తింపబడినారు. ఇశ్రాయేలీయులు బబులోను చెరకు కొనిపోబడు సమయములో వారు "యూదులు"గా కూడ పిలువబడినారు. 2 రాజులు 16:6 (యూదులు లేక యూదుడు అనే మాటకు తర్జుమా చేయబడిన హెబ్రీ మాట "యెహూదీ"); యిర్మీయా 34:8, 9 ఎస్తేరు 2:5 చూడండి. ఇతర వంశములు అన్యులుగా గుర్తింపబడినారు. (యెషయా 42:6, 7). ఈ వంశములన్నియు నోవహు కుమారుల నుండి వచ్చినవి.

ఈ మూడవ కదలిక నందు దేవుడు ఇశ్రాయేలీయులకు నిబంధనలు ఇచ్చినాడు. దేవుడు మానవులలో సృజించిన అవసరత లన్నింటి తృప్తికొరకు, నిబంధ నలు; భౌతిక, ఆత్మీయ ఆశీర్వాదములు కలిగియున్నవి. ఆయన నిబంధనల యందలి ఇశ్రాయేలీయుల విశ్వాసము వారిని నీతిమంతులుగా తీర్చినది (ఆది. 15:6). విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు

బోధ వారికి దేవునితో సమాధానకరమైన సంబంధమును అనుగ్రహించినది. ఈ సమాధానకరమైన సహవాసమునందు, పరిశుద్ధతలో వారి శీలము మరియు వ్యక్తిత్వమును మెరుగుపరచుకొనగలరు (ద్వితి. 7:6-9). భౌతిక ఇశ్రాయేలీయులను గమనించుట ద్వారా అన్యులు ఆశీర్వదింపబడి ఉండ వచ్చును; అయితే, కొన్ని సార్లు అది వ్యతిరేకముగా సంభవించినది (ఆది. 18:18; రోమా 2:24).

దేవుని నాలుగవ ప్రధాన కదలిక సీనాయి పర్వతము మీద సంభవించినది. ఇంతకు ముందు కదలికల కంటె ఈ కదలిక యొక్క ఉద్దేశము భిన్నమైనది. మొదటి కదలికల ఉద్దేశము నిబంధనను అతిక్రమించు వారి నుండి నిబంధనను పాటించు వారిని విభజించుట. చట్టమును అతిక్రమించు వారుగా వారి అజ్ఞానపు పాపము నుండి ఇశ్రాయేలీయులను పునరుద్ధరించుటకు దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రమును లేవీయ యాజకత్వముతో మార్చుచేసినాడు. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉండగా వారి కుటుంబ జీవితములో పెద్ద తప్పు జరిగిపోయినది. దేవుని నిబంధనల పట్ల విశ్వాసముతో ఉన్న ప్రజలు భూమిమీద "భయంకరమైన జాతి" అయినారు. యాజకత్వ మార్పు, క్రీస్తు వచ్చువరకు ఇశ్రాయేలీయులను సంరక్షకులు, గృహనిర్వాహకుల క్రింద ఉంచినది (గలతీ. 4:2-5). ఈ పాఠము యొక్క గురి, లేవీయయాజకత్వము ఇశ్రా యేలీయులకు ఎలా ప్రయోజనకరమైనదో మరియు ఆయన రాజ్యములో వారిని పిల్లలగా కలిగియుండుటకు దేవుని నిత్య ప్రణాళికకు ఎలా ప్రయోజనకరమైదో అర్థము చేసికొనుట.

## పాఠము

మోషే "గ్రద్ద రెక్కల" మీద ఐగుప్తు నుండి బయటికి నడిపించిన ఇశ్రాయేలీ యులు చాలా మట్టుకు యాకోబు పండ్రెండు మంది కుమారుల సంతానమే (సంఖ్యా. 26:2; నిర్గమ. 12:37, 38; 19:4). బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తుకు ముందుపోవు వాడుగా పంపబడక ముందు దేవుడు పదిహేనువందల సంవత్సరములు ఈ ప్రధాన కదలికను జరిగించినాడు. మెల్కీసెదెకు యాజకత్వమునకు బదులు లేవీయ యాజ కత్వమును మార్చుట అబ్రాహాము ద్వారా యాకోబు సంతానముతో దేవుడు జరిపిన సంబంధములో ఇది ఒక "మెట్టు క్రిందకైనది." దేవుడు ఈ మార్పు చేయ నిర్ణయించు కొనిన కచ్చితమైన సమయము మనకు చెప్పబడలేదు. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నివసిస్తున్న తొలి నాళ్ళలో లేవీ తన తండ్రియైన యాకోబుద్వారా యాజక పరిచర్యకు దీవించబడలేదు (ఆది. 49:5, 6). అయితే, ఐగుప్తునుండి ఇశ్రాయేలీయులను బయటకు నడిపించుటకు లేవీ సంతానమునుండి మోషే, అహరోనులు దేవుని చేత ఎన్నుకొనబడినారు (నిర్గమ. 6:16-27). వారి దేవతగా బంగారు దూడ రూపములో ఒక విగ్రహమును చేయుటకు ప్రజలు అహరోనుకు బోధించి ఎదురు తిరిగిన సమయములో లేవీయులు మోషేతో నిలువబడి తమ్మును తాము వేరుపరచుకొనినారు (నిర్గమ. 32:25-29).

అహరోను అతని కుటుంబము మొదటి వరుస ప్రధాన యాజకులుగా సేవ చేయుటకు యాజక గోత్రముగా ఉండునట్లు దేవుడు లేవీ గోత్రమును ఎన్నుకొనినాడు. దాదాపు మూడువందల సంవత్సరముల తరువాత, అహరోను కుటుంబవరుసలో ఏలీ ప్రధాన యాజకునిగా పనిచేస్తున్నాడు. ఏలీ తన కుమారులను నియంత్రించక పోవుటవలన ప్రధాన యాజకత్వపు క్రమమునుండి ఏలీ కుటుంబములో చివరివాడైన "అభ్యతారును సౌలు తీసివేసినాడు" 1 సమూయేలు 2:30-35; 1 రాజులు 2:27 చూడండి. ప్రధాన యాజకునిగా సేవచేయుటకు సాదోకును క్రొత్త కుటుంబముగా దేవుడు ఎన్నుకొనినాడు (1 రాజులు 1:43, 44).

> *అంతట దైవజనుడొకడు ఏలీయొద్దకు వచ్చి ఇట్లనెను-యెహోవా నిన్ను గూర్చి సెల విచ్చినదేమనగా, నీ పితరుని ఇంటివారు ఐగుప్తు దేశమందు ఫరో ఇంటిలో ఉండగా నేను వారికి ప్రత్యక్షమైతిని. అతడు నా ముందర ఏఫోదును ధరించి నా బలిపీఠము మీద అర్పణమును దూపమును అర్పించుటకై నీకు యాజకుడగునట్లు ఇశ్రాయేలు గోత్రములలో నుండి నేనతని ఏర్పరచుకొంటిని. ఇశ్రాయేలీయులు అర్పించిన హోమ వస్తువులన్నిటిని నీ పితరుని ఇంటి వారికిచ్చితిని.* *1 సమూ. 2:27, 28*

ఇశ్రాయేలీయులు సీనాయి అరణ్యములోనికి వచ్చిన తరువాత సీనాయిపర్వతము మీద దేవుడు మోషేకు ఇచ్చిన లేవీయ యాజకత్వమునకు తోడు శాసనాలు, ఆజ్ఞలు మరియు నియమములు ఇచ్చినాడు (నిర్గమ. 19:1, 2, 10, 11). అతడు నిబంధన గ్రంథమును తీసికొని ప్రజలకు వినిపింపగా వారు యెహోవా చెప్పినవన్నియు చేయుచు విధేయులమైయుందుమనిరి." నిర్గమ. 24:7. దీని తరువాత, "అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను-నీవు కొండెక్కి నా యొద్దకు వచ్చి అచ్చటనుండుము; నీవు వారికి బోధించునట్లు నేను వ్రాసిన ఆజ్ఞలను, ధర్మశాస్త్రమును రాతిపలకలను నీకిచ్చెదను" నిర్గమ. 24:12. దేవునితో, వారి పొరుగువారితో ఎలా సహవాసం కొనసాగించవలెనో పది ఆజ్ఞలు ప్రజలకు నేర్పినవి (నిర్గమ. 20:1-17). మోషే ధర్మశాస్త్రము బయటి నుండి లోపలికి పని చేసినది; అయితే జీవనియమము ఆత్మ లోపలి నుండి బయటికి ఎలా అభివృద్ధి చెందుతుందో వివరిస్తుంది (మత్తయి 5:21-32; హెబ్రీ. 10:16, 17). లేవీయ యాజకత్వము ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన నిబంధన మొదట వ్యక్తి యొక్క ప్రవర్తనతో పనిచేసినది. ఇశ్రాయేలీయుల ప్రవర్తన అనుకోకుండ గీత తప్పినప్పుడు అది పాపము, వారి మనస్సాక్షి దోషారోపణను ఎదుర్కొంటుంది (లేవీ. 4:27). దేవుడు కోరుకొనిన ప్రకారము పూర్వ స్థితికి వచ్చు వరకు వారి పాపము వారి జీవితాన్ని ఏలుతుంది (యోహాను 8:34). ఉద్దేశపూర్వక పాపము లేక ఇష్టపూర్వక పాపమునకు పాపపరిహారార్థబలి లేదు (లేవీ. 5:14; హెబ్రీ. 10:26). రోమా 7:7-13లో మోషే ధర్మశాస్త్రము ఎలా పనిజేస్తుందో అపొస్తలుడైన పౌలు వివరించినాడు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో 430 సంవత్సరములు జీవిస్తున్న కాలములో వారి విశ్వాసమును ఎందుకు కోల్పోయినారో మనకు సమాచారమివ్వబడలేదు; అయితే, చెడిపోయిన మనస్సాక్షి

దీర్ఘకాలికముగా కలిగియుండునట్లు వారి బలహీనతలు మరియు పాపములను కొన్నిటిని మనమాలోచించుదము. పిల్లలందరు వారి తలి దండ్రుల ద్వారా వృద్ధిచెందిన "జీవితపు పెట్టి"లో ఎదుగుతారు. వారి ప్రాథమిక సంవత్సరములలో పిల్లలు జీవిస్తున్న సంస్కృతి, తరువాత వారి జీవితకాలమంత వారి "లోక దృక్పథమును" రూపిస్తుంది. ఈ వరుస పాఠముల యొక్క ఉపోద్ఘాతమును చూడండి. "నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరములవరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు" అని మోషే కొందరు పిల్లలు తమ తండ్రుల పాప ఫలితమును అనుభవిస్తారని చెప్పినాడు (ద్వితీ. 5:9). వారి తండ్రుల పాపములకు పిల్లలు బాధ్యులు కానప్పటికి వారి తలిదండ్రులు వారికి వ్యతిరేక పరిసరములు సృష్టించుట వలన వారు ఎదుగుచున్న సంవత్సరములలో వాటి ఫలితాన్ని అనుభవిస్తారు (యెహె. 18:19-23).

యాకోబు ఒక స్త్రీ, పురుషుడు ఏకశరీరమవుతారు అను దేవుని వివాహ నిబంధ నను పాటించలేదు (ఆది. 29:14-30; 2:24). తత్ఫలితముగా, వివాహము "మానవ జ్ఞానము" యొక్క నిబంధనపై ఆధారపడి, కనీసం వారి రక్తసంబంధీకులు పట్లకూడ ఓర్పులేని పిల్లలు అభివృద్ధి చెందేలా చేస్తుంది. ఒక తండ్రి, నలుగురు తల్లులతో ఉన్న కుటుంబ ఏర్పాట్లలో లేక "జీవితపెట్టి"లో పెంచబడిన పిల్లలు, ఒక పురుషుడు ఒక స్త్రీ అను నిజమైన దేవుని కుటుంబ నిబంధనను అర్థము చేసికొనుటలో ఇబ్బందిపడ వచ్చును (ఆది. 2:24). యాకోబు పిల్లలు అనారోగ్యకర మానసిక వాతావరణములో పెరిగినారు. ఆది. 29:16-30:24 చూడండి. యాకోబు పన్నెండు మంది పిల్లలలో పదిమంది సహోదర ప్రేమలేనట్లు చూపించబడ్డారు. అనేకమంది యాకోబు కుమారులు తమ సహోదరుడైన యోసేపును చంపగోరిరి; డబ్బుకొరకో లేక కీర్తికొరకో కాదు. వారు కేవలము అసూయతో చంపజూచారు. అందరు తమ సహోదరుని బానిసత్వమునకు అమ్ముటకు అంగీకరించి, అతని ఉనికిని గూర్చి తమ తండ్రితో అబద్ధము చెప్పినారు. (ఆది. 37:17-36).

మెల్కీసెదెకు యాజకత్వ కాలములో దేవుడు "విధించిన, ఆజ్ఞలు, కట్టడలు, నియమాల" ప్రకారము తమ పిల్లలను పెంచవలసిన బాధ్యత కలిగియున్న మను ష్యులు వీరే (ఆది. 26:5). దేవుని బలమైన హస్తము ద్వారా మోషే ఐగుప్తు నుండి బయటకు నడిపించిన బహుజనులైన ఇశ్రాయేలీయులు వారి పిల్లలను ఉత్పత్తి చేసినారు. (నిర్గమ. 15:6, 17). అనేకమైన తెగుళ్ళతో దేవుడు ఐగుప్తీయుల ఆర్థిక వ్యవస్థను నాశనము చేయుట వారు చూచిన తరువాత కూడ, వీరిలో అనేకమంది ఇశ్రా యేలీయులు "మెడవంచని" తత్వమును కలిగియున్నారు (నిర్గమ. 5:21; 14:10-12; 16:2; ద్వితి. 9:6; 10:16; అపొ. కార్య. 7:51) మెడవంచని జనాంగము వారి స్వంత జ్ఞానము మరియు నీతిపై ఆధారపడి, వారేమి కోరుకొంటారో అది కావా లంటారు. మెడవంచని జనాంగము వివాహబంధములో సరిగా పనిచేయరు. స్వార్థ పరులు, కఠిన హృదయులైన తండ్రులు, తల్లులు, ఐగుప్తులోఉండగా ఇశ్రాయేలు పిల్లలు హీనదశకు చేరుటలో పాత్రపోషించి ఉండవచ్చును. వారి "హృదయ కాఠిన్య మును బట్టి" మోషే పరిత్యాగ పత్రికనిచ్చి విడనాడుటకు అనుమతించినాడు (మత్తయి 19:4-9). దేవుడు పది ఆజ్ఞలను వారి కఠిన హృదయములపై గాక రాతి పలకలపై వ్రాసినాడు. (నిర్గమ. 34:1). క్రొత్త నిబంధన చట్టములు క్రైస్తవుల హృదయములు, మనస్సులపై వ్రాయబడినవి (హెబ్రీ. 8:10).

పరిత్యజించుట దేవునికి అసహ్యము (మలాకీ 2:16). అయితే ఎందుకు? కేవలం అది ఆయన చట్టము అవుట వలన; ప్రజలు సర్వశక్తుడైన దేవునికి విధేయత చూపాలా? లేక పిల్లలను తన కొరకు పెంచవలెనని దేవుడు తలిదండ్రులను బాధ్యులను చేయుట వలనా? యెషయా 43:5-7; యెహెజ్కేలు 16:20-22; మత్తయి 18:1-9; ఎఫెసీ. 6:4 చూడండి. ఆయన పిల్లలను, కొంతకాలము మన పిల్లలు అయినవారిని సరిగాపెం చుటలో తలిదండ్రులు దేవునితో సహకరించవలెను. స్త్రీ, పురుషులు వివాహబంధములో చేరి ఉండుటకంటె వివాహ జీవితం ఇంకా ఎక్కువ కలిగిఉంది; ఇరుపక్షాలవారు వారి స్వంత అభివృద్ధితోపాటు, వారి పిల్లల మానసిక, ఆత్మీయ, భౌతిక, ఆరోగ్యము కొరకు అవే లక్ష్యాలను కలిగియుండవలెను (2 కొరింథీ. 6:14-18). కనానులో నుండి ఇశ్రాయేలీయులు కానివారందరిని చంపమని, లేక బయటకు తోలివేయమని దేవుడు అబ్రాహాము సంతానమును హెచ్చరించుటకు ఒక కారణము, పిల్లలను పెంచుట కొరకు వివాహనిబంధనను కాపాడుట (ద్వితీ. 7:1-6). నోవహు దినములలోవలె దేవుని కుమారులు మనుష్య కుమార్తెలను వివాహము చేసికొనుట దేవునికిష్టములేదు (ఆది. 6:1, 2). దేవుని వివాహ నిబంధన ఏదెను తోటలో స్థాపించబడినది. నేడు దేవుని ప్రజల కొరకు యేసుక్రీస్తు "ఏదెను వివాహ నిబంధనను" విలువైనదిగా ఎంచుచున్నాడు (మత్తయి 5:21, 32).

తమ పితరులకు వాగ్దానము చేసిన భూమిని స్వతంత్రించు కొనిన ప్రజలను నాశనము చేయమని దేవుడు ఇశ్రాయేలీయులను కోరుటలో మరొక కారణము, వారు విగ్రహారాధికులైన ప్రజలవుట వలన (ద్వితీ. 7:5, 16, 25, 26; 9:3-6). అన్యులని పిలువబడిన వారి నుండి దేవుడు అబ్రాహాము సంతానమును వేరుచేయుటకు మరొక కారణము విగ్రహారాధన (ద్వితి. 29:16-18). ఏ విధమైన విగ్రహమునైనను చేసికొనకుం డుటను గూర్చి పది ఆజ్ఞలలో మొదటి రెండు దేవుని మనస్సును, హృదయమును బయలుపరచుచున్నవి. (నిర్గమ. 20:1-6; ద్వితి. 4:15-19, 25-28). మన హృదయ స్థితి దేవుడు ఎరిగినప్పటికి, వారికి ఆయన ఎలా సహాయం చేయవలెనో నిర్ణయించు టకు దేవుడు ఇశ్రాయేలీయుల విశ్వాసమును పరీక్షించుచున్నాడు. (నిర్గమ. 20:20; లూకా 16:15). వారి విశ్వాసమును బట్టి, దేవుడు ఇశ్రాయేలీయుల పితరులతో చేసిన నిబంధనలు, వీరి కొరకు స్థిరపరబడినవి; అయినప్పటికి, వారి పిల్లలు విశ్వాసము గలవారైనట్లయితే,

నిబంధనలనందలి వాగ్దానములు వారికి విలువైనవిగా ఉంటాయి. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిపెట్టినప్పుడు, అనేకమంది ప్రజలలో బలహీన విశ్వాసముండుట లేక అసలు విశ్వాసము లేకపోవుట జరిగినది. వారింకా, వారి ఆకలి దప్పికల సహజ అవసరతల తృప్తికొరకు బయట ఒక శక్తి కొరకు చూస్తున్నారు. బహుశా వారి ఉన్నత అవసరతల కొరకు కూడ అయి ఉండవచ్చును. కాబట్టి, సీనాయి పర్వత ముపై మోషే దేవునితో నలభై దినములు ఉన్నప్పుడు, ప్రకృతిశక్తుల కంటె గొప్పదైన శక్తిని కలిగిఉండుటకు వారు ఒక విగ్రహమును చేయమని అహరోనును బతిమి లాడినారు. అది పూర్తయిన తరువాత వారు "ఓ ఇశ్రాయేలు, ఐగుప్తుదేశములో నుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదేఅనిరి" నిర్గమ. 32:4. ధనాపేక్ష విగ్రహారాధన (కొలొస్స. 3:5). దేవుడు మనలో సృజించిన సహజ అవసరతల తృప్తికొరకు ప్రజలు ధనముపై ఆధారపడినప్పుడు, మనకు విగ్రహారాధనతో సమస్య ఉంటుంది. ఇశ్రాయే లీయులు వారి విగ్రహారాధన సమస్యను ఎప్పటికీ జయించలేకపోయినారు.

మోషే అతని కుటుంబమును తప్ప, భూమిమీద నున్న ప్రజలందరిని తుడిచి వేయుటకు దేవుడు సిద్ధపడినాడు (నిర్గమ. 32:9, 10). మోషే బతిమలాడగా, "అంతట యెహోవా తన ప్రజలకు చేసెదనని చెప్పిన కీడునుగూర్చి సంతాపపడెను" నిర్గమ. 32:14. ఆయన నిబంధనలయందు వారి విశ్వాసముంచ నిర్ణయించుకొనిన శేషమును రక్షించుటకు యాజకత్వ మార్పు కలిగిన ప్రధాన కదలికను దేవుడు చేసినాడు. వారందరిని రక్షింపవలెనని దేవుడు కోరిక కలిగియున్నాడు; అయినప్పటికి, "వాగ్దాన పిల్లలు" అను గుర్తింపుతో ఉన్నవారు మాత్రమే రక్షింపబడిన శేషమైయున్నారు (రోమా 9:27; గలతీ. 3:21,22). వాగ్దాన పిల్లలను క్రీస్తునొద్దకు తెచ్చుటకు లేవీయ యాజక త్వము దేవునికి ప్రధాన సాధనముగా ఉపయోగపడినది (గలతీ. 3:23-25).

మన సృష్టికొరకు మరియు ఇశ్రాయేలీయుల సృష్టికొరకు ఉన్న దేవుని ఉద్దేశమునకు దేవుని యొక్క ఈ ప్రధాన కదలిక ఎలా ప్రయోజనకరమైనదో అర్థము చేసి కొనుట ఈ పాఠము యొక్క గురి. వృత్తాంతమును ఎలా చదువవలెనను మన అవగాహ నకు ఈ విషయం ప్రాముఖ్యమైనది. బైబిలులోని దేవుని కథనందు మనము వ్యక్తిగత వృత్తాంతములను చదువుతాము. ఆదికాండము నుండి ఎస్తేరు వరుకు ఉన్న అనేక వృత్తాంతములలో ఆయన ఈ చిన్న కథలను కాలానుగుణముగా సమకూర్చినాడు. వ్యక్తిగత కథలను చదువుచుండగ "ఈ వృత్తాంతములో దేవుడు ఏమిచేయుచున్నాడు?" అని అడుగుతాము. ఆయన ఆదాము, నోవహు, అబ్రాహాము ఇప్పడు మోషేతో ప్రధాన కదలికలు చేసినప్పుడు, దేవుడేమి చేస్తున్నాడు అను దానిని గూర్చి మనం చాలా జాగరూకత గలవారమై యుండవలెను. మనము ఆయన నిత్య కుమారులముగా ఉండవలెనని ఆయన మనలను సృజించుటలోని ఆయన ఉద్దేశమును ఈ ప్రధాన కదలికలు ఎలా గొప్ప చేసినవో మనము ఎప్పుడు తెలిసికొంటూఉండవలెను. మన స్వంత సృష్టిని గూర్చి దేవుని ఉద్దేశమును మన మనస్సునందుంచుకొనక పోయినట్ల యితే, దేవుడు అవన్నీ ఎందుకు వ్రాయించినాడో, ఆ పూర్తిఉద్దేశము ప్రకారము మనము బైబిలు కథలను చదువుతున్నట్లుకాదు (రోమా 16:25-27).

దేవుడు కథానాయకుడు, సాతాను విరోధి వారు దేని కొరకు యుద్ధము చేస్తున్నారో ఆ ప్రజలము మనము. దేవుడు మనలో సృజించిన సహజ అవసరతల తృప్తి కొరకు కథానాయకుడు మరియు విరోధి కూడ మనకు ప్రణాళికలను అందిస్తారు. మన కొరకు పనిజేస్తుందని నమ్మిన ప్రణాళికను మనమెన్నుకొనే హక్కు మనకివ్వబడినది. తన బోధలను పరీక్షించమని యేసు భయము లేకుండ ఇశ్రాయేలీయులకు సవాలు విసిరాడు (యోహాను 7:16-19). ఇది అనుభవపూర్వకమైన విశ్వాసముగా పిలువబడి ఉండవచ్చును. "మిమ్ముసు సృజించిన తండ్రియొద్ద నుండి నా బోధలు వచ్చినవో లేవో పరీక్షించి చూడుము" అని యేసు చెప్పినాడు. యెహోషువ "నేనును నా యింటి వారును యెహోవాను సేవించెదము" యెహోషువ 24:15 అని చెప్పినట్లు క్రైస్తవులు అలాంటి నిర్ణయమునే తీసికొనవలెను. కనానులో ప్రవేశించిన ఇశ్రాయేలీయులు, "మన దేవుడైన యెహోవానే సేవించెదము, ఆయన మాటయే విందుమని యెహోషు వాతో చెప్పిరి" యెహోషువ 24:24. అయితే, "వాగ్దాన పిల్లలకు," నమ్మిక, మారు మనస్సు అనునవి పోరాటానికి ప్రారంభము మాత్రమే. మనము ఆయన నిబంధనల నందలి విశ్వాసము ద్వారా జీవించుట కొనసాగించవలెను. ఎక్కువ మంది ఇశ్రాయేలీ యులు అలా చేయలేదు, అయితే శేషము మాత్రము అలా చేసినారు; యెషయా చెప్పినట్లు అది జరిగినది:

> *మరియు ప్రభువు తన మాట సమాప్తము చేసి, క్లుప్తపరచి భూలోకమందు దానిని నెరవేర్చును గనుక ఇశ్రాయేలు కుమారుల సంఖ్య సముద్రపు ఇసుకవలె ఉండినను శేషమే రక్షింపబడునని యెషయాయు ఇశ్రాయేలును గూర్చి బిగ్గరగా పలుకుచున్నాడు. మరియు యెషయా ముందు చెప్పిన ప్రకారము-సైన్యములకు అధిపతియగు ప్రభువు, మనకు సంతానము శేషింపజేయకపోయిన యెడల సొదొమవలె నగుదుము, గొమొఱ్ఱాను పోలియుందుము.* రోమా 9:27-29

ఇశ్రాయేలు వంశమునందు తన రాజ్యమును నిర్వహించుటకు లేవీయ యాజ కత్వము దేవుని ఎన్నికమైయున్నది. వారు దానితో భౌతికముగా, ఆత్మీయముగా ఒకరితో ఒకరు పనిచేయుటకు ప్రజలకు యాజకత్వము అనుగ్రహింపబడియున్నది. దేవుడు వారి రాజు; అయిప్పటికి, వారి ఆత్మీయ బలహీనతలను బట్టి, వారి కోరిక ప్రకారము, చివరకు దేవుడు సౌలు అను ఒక వ్యక్తిని వారికి రాజుగా సింహాసనముపై కూర్చుండబెట్టి నాడు (1 సమూయేలు 8:5; 12:12, 19, 20). దేవుడు, యేసుక్రీస్తుతో కలిపి, ఎవరి మీదనైనా రాజుగా ఉండకుండ తన

అధికారమును విడిచిపెట్టలేదు (1 తిమోతి 6:15, 16; 1 కొరింథీ. 15:27, 28). భూమిపై ఇశ్రాయేలీయులు దేవునిరాజ్యమై యున్నారు. ఈ వరుస పాఠములలో ఇది తొమ్మిదవ పాఠపు అంశమైయున్నది. (1 దిన. 28:5).

ఇశ్రాయేలీయులు విశ్వాసము ద్వారా నడచుటకు సిద్ధముగా లేనందువలన, చివరిగా దేవుడు వారు భౌతికముగా చూచి వినగలుగునట్లు వారికి రాజును, యాజకుని అనుగ్రహించినాడు. తన పాలనను నిర్వహించుటకు ఆయన ప్రవక్తలను ఉపయోగించి నాడు. (న్యాయా.4:4; 2 సమూయేలు 7:4; 2 రాజులు 2:1, 2; కీర్తన. 113:1-9). మోషే ఎప్పుడు ఆయనను ముఖాముఖిగా చూడక పోయినప్పటికి "ముఖాముఖిగా మోషేతో మాటలాడితినని" దేవుడు చెప్పినాడు. (సంఖ్యా. 12:6-8; నిర్గమ. 33:12-23). ప్రవక్తయైన సమూయేలు దేవుని నుండి ప్రజలకు సందేశములను అందించినాడు. (1 సమూ. 2:26; 7:5; అపో. కార్య. 3:21-26). సమూయేలు న్యాధిపతిగా కూడ సేవ జేసినాడు (1 సమూ. 7:15). "లోకమందున్న జనులందరు యెహోవాయే దేవుడనియు, ఆయన తప్ప మరి ఏ దేవుడును లేడనియు తెలిసికొందురు" 1 రాజులు 8:60 అని చెప్పినట్లుగా, అనేక సంవత్సరములు బానిసత్వములో ఉన్న జనసమూహములను గొప్పదేశముగా చేయుట దేవుని సవాలైయున్నది. ఇశ్రాయేలు, అన్యులకు దేవుని సువార్తీకరణ సాధనమైయున్నారు; అయినప్పటికి, వారు తరచుగా వారి ఆజ్ఞను మీరి నారు (రోమా 2:17-24). దేవుని జాతీయ రాజ్యము అనునది తొమ్మిదవ పాఠపు శీర్షికయై యున్నది.

వారి సహజ అవసరతలను తీర్చువానిగా వారు ఆయనయందు విశ్వాసముంచు నట్లు, ప్రతి ఇశ్రాయేలీయునిలో విశ్వాసమును వృద్ధిజేయుట దేవుని గురియైయున్నది. "విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము" హెబ్రీ. 11:6. మొదట వారు విగ్రహములపై ఉన్న తమ విశ్వాసమును విడిచిపెట్టవలెను. ఇశ్రాయేలునకు అది నిరంతర పోరాటము; అయితే వారుతరచుగా ఓడిపోయేవారు. తరువాత వారు, ప్రపంచ సమస్య అయిన-ప్రేమతో స్వార్థపరులు కాకుండునట్లు, తమ పిల్లలపట్ల ప్రియమైన తలిదండ్రులు అవ్వవలసియున్నది. వెయ్యి సంవత్సరములు తరువాత, "ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవని" యేసు చెప్పినారు.

> *అందుకాయన-నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిది యునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దాని వంటిదే.* *మత్తయి 22:37-39*

దేవుడు రాతిమీద వ్రాసిన మిగతా ఐదు ఆజ్ఞలను ఇశ్రాయేలీయుల తలిదం డ్రులు పాటించక పోయినట్లయితే, ఇశ్రాయేలీయుల పిల్లలు "వారి తండ్రిని తల్లిని సన్మానింపరు." నిర్గమ. 20:12-17 చూడండి. తలిదండ్రులు ఏమి నమ్ముతారో పిల్లలు అదే నమ్మవలెను, వేరే దారిలేదు. పిల్లలలో ఈ స్థితి, వారు ప్రత్యేకమైన సూత్రములను అర్థము చేసికొనుటకు సరిపడు పరిపక్వత పొందువరకు నిలిచిఉంటుంది. ఇశ్రాయేలీ యుల తలిదండ్రులు, మొదటి ఆజ్ఞను విని అర్థము చేసికొని నమ్మవలసిన అవసరత ఉన్నది. (నిర్గమ. 20:1-6; ద్వితి. 6:1-9). ఇశ్రాయేలీయులు, "వాగ్దాన పిల్లలు" గా గుర్తింపు పొందకముందు, దేవుడు వారిపట్ల జాగ్రత్త తీసికొంటాడను విశ్వాసము కలిగి ఉండవలసిన అవసరం ఉన్నది. అబ్రాహాము నుండి అన్ని కాలములలో దేవుని పిల్లలు "వాగ్దాన పిల్లలు"గా గుర్తింపబడినారు. "ఇశ్రాయేలు సంబంధులందరును ఇశ్రాయేలీ యులు కారు" రోమా 9:6 అని పౌలు చెప్పినట్లుగా అయినది. లేవీయ యాజకత్వ కాలములో విశ్వాసము ద్వారా జీవించిన ఇశ్రాయేలీయులు, దేవుడు వారి పితరులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో చేసిన వాగ్దానములకు వారసులు (రోమా 2:1-4, 28, 29; గలతీ. 6:15).

ఆయన నిబంధనలకు దేవుడు అనుగ్రహించిన భౌతిక శ్రద్ధ, ఆత్మీయ నడిపింపు, ఇశ్రాయేలీయులలో విశ్వాస నిర్మాణము కొరకు రూపొందించబడినవి. నిర్గమ. 19:5, 6; 40:34-38; లేవీయ. 26:3-13; ద్వితి. 7:6; 8:1-9; 28:1-14 చూడండి. మన సమాజ ప్రాథమిక మరియు ఉన్నత అవసరతలకు, వేటికి తృప్తి కలుగునను నిరీక్షణ కలదని మనము నమ్ముతామో వాటియందే ప్రజలు విశ్వాసము కలిగిఉంటారు. విశ్వాసము కలిగియుండునట్లు ప్రజలను భయపెట్టుటకు దేవుడు ప్రయత్నించలేదు. యాజకత్వముల ద్వారా ఆయన మనకు నిబంధనలను యిస్తున్నాడు. ఈ నిబంధ నలకు జతపరచబడిన నియమములు దేవుని దగ్గర నుండి వచ్చిన మన ఆత్మలు మన శరీరములలో ఎలా జీవిస్తున్నాయో వివరిస్తాయి (ప్రసంగి 12:7; 2 కొరింథీ. 4:7). మన సహజఅవసరతల తృప్తికొరకు నిరీక్షణనిచ్చుటకు దేవుడు భౌతిక, ఆత్మీయ వస్తువులను యిచ్చినాడు. ఆయన నిబంధనలయందు విశ్వాసమున్న ఇశ్రాయేలీ యులు, నీతిదానమను కృపనుపొందినారు. మనము దేవుని నిబంధనలయందు విశ్వాస ముంచుటకు, నిబంధనలను గూర్చి మనము సమస్తమును అర్థముచేసికొనవలెను.

మనలను గురించి మరియొక ప్రాముఖ్యమైన విషయమును మనము అర్థము చేసికొనవలసియున్నది: మన అవసరతలకు తృప్తిని కనుగొనుటలో మనకు సహాయపడ తారని నమ్మినవారిని, సహోదర ప్రేమతో మనము ప్రేమిస్తాము. ఫిలదెల్ఫియా అను గ్రీకుమాటనుండి తర్జుమా చేయబడిన నాణ్యమైన ప్రేమను గూర్చి మనము మాట్లాడుచున్నాము. కొందరు, వారికి దేవుడిచ్చిన అవసరతల తృప్తి కొరకు ఇతరులు సహాయపడకపోయినప్పటికి వారిని ప్రేమిస్తారు. ఇది అగాపే ప్రేమ. వారి పిల్లల పట్ల బాధ్యతగల తలిదండ్రులు కలిగియుండవలసిన ప్రేమ ఇది. దేవుడు తన పిల్లల కొరకు మరియు శత్రువుల కొరకు కలిగియున్న నాణ్యమైన ప్రేమ ఇది. దేవుడు మనలను ఎలా సృజించినాడో ఆయనకు తెలుసన్న విశ్వాసము ప్రజలు కలిగియుండ వలెను మరియు ఆయన మనలను ఎందుకు ఎలా సృజించినాడో దానిని నెరవేర్చుటకు ఆయన

నిబంధనలు రూపించబడినవి (మత్తయి 6:25). దయచేసి మొదటి రెండు పాఠములను తిరిగి చూడండి. ఆయన మనలో సృష్టించిన సహజ అవసరతలను తృప్తిపరుస్తాడు కాబట్టి మనము దేవుని ప్రేమిస్తాము. లుస్త్రలో విగ్రహారాధికులకు పౌలు విన్నవించిన సువార్త ఇది (అపొ. కార్య. 14:14-17).

లేవీయ యాజకత్వమును మార్చుటకు దేవుడు ఎన్నుకొనిన రెండు కారణ ములను మనమెలా అర్థము చేసికొనవలెనో పై విషయాలు తెలుపుతాయి. ఇశ్రాయే లీయుల ప్రాథమిక అవసరతలను తృప్తిపరచుటకు స్పష్టముగా కనబడుచున్న మరియు శక్తివంతమైన పద్ధతిలో దేవుడు పనిచేసినాడు. ఒకజాతిగా వారు ఆయన ఆజ్ఞలకు, విధేయులయినట్లయితే, వారితో సహవాసము, మరియు మెప్పు, మహిమను కూడ ఆయన వారికి వాగ్దానము చేసినాడు (నిర్గమ. 19:5-6). వారి ఉన్నతావసరతలైన మెప్పు, ఘనత, మహిమ తృప్తి కొరకు ఇది వారికి నిరీక్షణనిస్తుంది (1 పేతురు 1:7). అబ్రాహాముకు దేవుని ద్వారా ఈ ఆశీర్వాదములు ఇవ్వబడినవని గుర్తించినవారు, ఆయన దీర్ఘకాల నిబంధనలయందలి విశ్వాసములో ఎదుగుటకు ప్రయత్నిస్తారు. చివరకు వారు దేవుని వారి పూర్ణహృదయముతో, పూర్ణాత్మతో, మరియు పూర్ణమనస్సు లతో ప్రేమిస్తారు. దేవుని కొరకైన ఈ ప్రేమ వారి ఇరుగు పొరుగు వారిని కూడా ప్రేమించుటకు వారిని బలపరుస్తుంది. వారి ఇరుగు పొరుగు వారి ఆత్మలు, దేవుని స్వరూపములో నిర్మింపబడి, దేవుని దగ్గర నుండి వచ్చినవని వారునమ్మినట్లయితే ఇరుగు పొరుగు వారిని ప్రేమిస్తారు (యాకోబు 3:9). కొందరు ఇశ్రాయలీయులు దేవుడు ఆదరిస్తాడని ఆయనకు అనుకూలముగా స్పందించినారు, అయితే ఎక్కువ మంది అలా చేయలేదు. హెబ్రీ 11:32-40లో అలా చేసినవారి జాబితాను చూడండి.

ఐగుప్తునుండి బయటకు వచ్చిన ఇశ్రాయేలీయులు మరొక సమస్య కలిగి ఉన్నారు. వారు పాపులు, అయితే వారు మానవుల కొరకైన దేవుని జీవనియమములను గూర్చి ఎరుగకనే ఉన్నారు. దేవుని జీవనియమములను గూర్చి అబ్రాహాము ఎరుగును (ఆది. 26:5). అబ్రాహాము ఏమైతే ఎరిగియున్నాడో దానిని ఇస్సాకు, యాకోబు, అతని కుమారులందరు ఎరిగియున్నారని మనము తలంచవచ్చును. సృష్టికొరకైన దేవుని ఉద్దేశములను గూర్చిన మరియు "మానవుల" యొక్క ఆయన నిర్మాణమును గూర్చిన బోధలు, మోషే ఐగుప్తునుండి నడిపించిన అబ్రాహాము యొక్క వంశస్తులకు అందించబడుటలో తప్పిపోయినవని మనకు స్పష్టమవుతుంది (నిర్గమ. 14:26). ఐగుప్తులో 430 సం॥ల వారి జీవితములలో ఒక విషయములో, వారి ఆత్మీయ మరణమునందు వారి పాపములు వారిని ఏలుట ప్రారంభమయినది (రోమా 5:21). వారి పాపములు వారిపై మోపబడునప్పటికి, వారు జీవితము అని పిలుచుదానిపై వారి పాపములు ఏలినవి. వారు జీవించుటకు సృష్టింపబడిన నాణ్యమైన జీవితము కాదది; కాబట్టి, అది జీవితము ఎంతమాత్రమును కాదు; అది మరణము.

"పాపము లోకములోఉండెను, గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింప బడదు" రోమా 5:13. ఇది ఆదాము నుండి మోషే వరకు ఉన్నపరిస్థితి. "ఆదాము రాబోవువానికి (యేసుక్రీస్తు) ఎలా గురుతైయున్నాడో" 14వ. అర్థము చేసికొనుటకు రోమాలో ఉన్న పరిశుద్ధులను సిద్ధపరచుటకు పౌలు ఈ లేఖనమును వాడినాడు. 15.వ. వచనం నుండి 19.వ. వచనం వరకు, "ఆదామునందు/క్రీస్తునందు" అను రెండు భాగముల విరుద్ధ బోధతో పౌలు పనిచేసినాడు. మోషే ధర్మశాస్త్రమువంటి ధర్మశాస్త్రము క్రింద దేవుడు ఇశ్రాయేలీయులను ఉంచుటకు గల కారణమును గూర్చి ఆయన పరిశుద్ధులకు తెలియజేసినాడు. "అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను" రోమా 5:20.

"ఆదామునందలి" ప్రజలందరు జీవనియమమును అతిక్రమించినారు. కొన్ని సందర్భములలో మేలైనది చేయనెరిగి ఆలాగు చేయము. మోషే ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయులు పాపులని వారెరిగేలా చేసినది; కాబట్టి, వారి పాపములు అధికమైనవి. **వారికి పాపపరిహారార్థబలి లేనట్లయితే,** ఇశ్రాయేలీయుల పాపములు వారి జీవితము లపై పాలించు శక్తులుగా ఉండి ఉండవచ్చును. లేవీయ యాజకత్వ చట్టము, ఇశ్రాయే లీయుల పాపములను వారిపై మోపినది. యాజకత్వముతో పాటు ధర్మశాస్త్రము మార్చబడినది (హెబ్రీ 7:11, 12). ఈ యాజకత్వమునందు, ఉద్దేశపూర్వకము కాని వారి పాపములకు కూడ రక్తబలులు అర్పింపబడినవి. "మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే" 1 కొరింథీ. 15:56. పౌలు మోషే ధర్మశాస్త్రము వంటి ధర్మశాస్త్రమును గూర్చి మాట్లాడుచున్నాడు. ఆదికాండములో పాపపరిహారార్థ బలులను గూర్చి చెప్పబడలేదు ఎందుకంటె ఈ కాలములో జీవనియమము ప్రజల పాపములను వారిపై మోపలేదని దయచేసి గమనించండి. వారు పాపము చేసినారని మనకు తెలుసు, ఎందుకంటె, వారిపై "మరణమేలినది" రోమా 5:13, 14.

మోషేకు ఒక ప్రత్యేకమైన భాషలో దేవుని ద్వారా పాపమును గూర్చి వివరించ బడినది. నిర్గమ. 18:19, 20; 20:22, 23; సంఖ్యా. 12:4-8 చూడండి. పది ఆజ్ఞలతో పాటు "చేయవద్దు" అను పదజాలముల ద్వారా పాపము వివరించబడినది. నిర్గమ. 19 అధ్యా; లేవీ. 17-19 అధ్యా॥లు చూడండి. ఉదాహరణకు, పచ్చబొట్లు నిషేదింప బడినవి (లేవీ. 19:28). "ఉద్దేశపూర్వకము కాని పాపము" చేసినప్పుడు వారేమి చేయ వలెనో వారికి చెప్పబడినది. వారు ప్రత్యేకమైన రక్తబలులు అర్పింపవలసియున్నది. లేవీ. 4, 5 అధ్యాయములు చూడండి. పురుషులతో పురుషులు లైంగిక సంబంధము పెట్టుకొనుటవంటి అస్వభావిక పాపము మరణశిక్షకు పాత్రమైనది (లేవీ. 20:13). వివిధ రకముల పాపములకు వివిధ రకముల బలులను గూర్చిన విశేషముల కొరకు దయచేసి లేవీయ కాండమును చదువుము. దేవుడు నిజముగా, వారిని క్రీస్తునొద్దకు తెచ్చుటకు "సంరక్షకులు,

గృహనిర్వాహకుల" క్రింద ఉంచినాడు. లేవీయ యాజ కత్వము నందలి ధర్మశాస్త్రము వారి ఆత్మీయ మరియు జాతీయ, రెండు చట్టములుగా పనిజేసినది. నిర్గమ. 21:1-23:9 చూడండి.

జీవనియమములు, ఆదాము నుండి మోషే వరకు ప్రజలపై తమ పాపములను మోపలేదు; కాని ఎవరైతే ఆత్మ సంబంధమైన జీవనియమములను వారి అంతరంగ పురుషులకు అన్వయించలేదో వారు ఆత్మీయముగా మరణించిరి. ఆత్మీయ మరణ మనగా తమ్మును రూపించిన దేవుని నుండి వారు వేరుగా జీవిస్తున్నారు. వారిని సృజించిన వానినుండి వారికి ఆజ్ఞలేమి లేవు; కాబట్టి, వారికి జీవమనగానేమో తెలియ లేదు (యోహాను 1:3,4). ఒక ప్రజాసముహముపై ఆత్మీయ మరణము ఏలినప్పుడు సంభవించు ఫలితమును, పౌలు రోమా 1:18-32లో వివరించినాడు. అతని సంభాషణ, భౌతిక ఇశ్రాయేలుతో దేవుని సవాలును మనమర్థము చేసికొనుటకు సహాయపడు తుంది. ఆత్మీయ మరణమునకు నడిపించు పాపమనగానేమో వారు ఎరుగకనే యున్నారు; తత్ఫలితముగా, వారి పాపములు వారి సంస్కృతిని అధిగమించినవి. నేటి ప్రపంచ సంస్కృతికి ఇది తగినటువంటి వివరణయైయున్నది (1 యోహాను 2:15-17).

ప్రజలకు వారి పాపములను గూర్చిన సమాచారమును తెలుపుటకు, పది ఆజ్ఞలు మరియు ఇతర చట్టములు దేవుని సాధనములైయున్నవి (రోమా 3:19, 20). సందేశము పొందినవారికి, అది "మెడవంచని" సమస్యను పరిష్కరిస్తుంది. చట్టము, వారు వారి పాపముల స్పృహ కలిగి ఉండునట్లు చేసినది. దేవుని కుమారులుగా మన గుర్తింపు కలిగియున్న క్రైస్తవుల మనస్సాక్షులలోని అపరాధము వారిని విధేయులనుగా చేస్తుంది. పాపము చేయుటకు కారణమైన దానిని మనము సరిచేసుకొనవలెను; అయినప్పటికి, మనము మన లోపములను జయించలేము మరియు మనకు పాపములు కలిగించు లోపములను బట్టి అదే సమయములో మనము అపరాధ భావనను పొందము. "మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" 1 కొరింథీ. 15:57. క్రీస్తుయేసు రక్తమునందలి క్రైస్తవుల కొరకైన దేవుని నిబంధన, మారుమనస్సు పొందిన పాపి మనస్సాక్షి నుండి అపరాధమును తీసివేస్తుంది (హెబ్రీ 8:12; 10:1-3). జంతు రక్తము ద్వారా అర్పించిన పాపపరిహారార్థబలుల యందలి విశ్వాసము ఇశ్రాయేలీయుల మనస్సాక్షుల నుండి అపరాధమును తీసివేయలేదు ఎందుకంటె దేవుడింకా వారి పాపములను గుర్తుంచుకొనియున్నాడు (హెబ్రీ 8:12; 9:13, 14; 10:1-4).

లేవీయ యాజకత్వ కాలములో ఇశ్రాయేలు సమాజములో దేవుడు పరిష్కరించిన మరొక లోపమును గూర్చి ఆలోచన చేయుదము. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో అనేక సంవత్సరములు పని చేయించువారి పాలన క్రింద ఉండుటవలన, వారి నిర్వహణ నైపుణ్యము కొరకు వారికి సహాయము అవసరమైయున్నది (నిర్గమ. 23:24-26). వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు దేవుడు స్పష్టమైన ప్రణాళికలను వారికందించినాడు మరియు ఆయన వారి ప్రభువుగా తన "స్వహస్త" నాయకత్వము క్రింద వారిని నడిపించినాడు. ఉదాహరణకు, యిత్రో సలహాననుసరించి మోషే ప్రజలకు సేవ చేయుటలో తనకు సహకరించుటకు పండ్రెండు గోత్రముల నుండి నాయకులను నియమించినాడు (సంఖ్యా. 11:16, 17; నిర్గమ. 24:1). ప్రజలు మోషేను బహుగా నిందించినప్పుడు, ఉపశమనము కొరకు మోషే మొరపెట్టినప్పుడు; దేవుడు మోషేకు ఇచ్చిన ఆత్మనుండి డెబ్బైమందికి పాలు దయచేసినాడు. దేవుడు వారి నాయకత్వము కొరకు కొందరు పెద్దలు కూడిచేయు రాజ్యాధిపత్యమును నియమించినాడు. సంఖ్యా. 11:13-17 చూడండి. దేవుడు రాజరికపాలనో లేక ప్రజాస్వామ్యపాలననో కోరుకొనలేదు. ఆయన సర్వశక్తుడైన దేవుడు. "ముందు చెప్పబోవు సంగతులకు సాక్ష్యార్థముగా మోషే పరిచారకుడైయుండి దేవుని ఇల్లంతటిలో నమ్మకముగా ఉండెను" హెబ్రీ. 3:5. కనానులో దేవుని జాతిగా సిద్ధపరచబడిన ఈ ప్రజల కొరకు దేవుడు అందించిన సహాయమును అర్థము చేసికొనుటకు దయచేసి సంఖ్యాకాండము పుస్తకము చదవండి. ముప్పై ఆరు అధ్యాయములలో పదహారు అధ్యాయములు "యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను" అను మాటతో ప్రారంభమవుతాయి. అయినప్పటికి, ఒకటికంటె ఎక్కువ సార్లు మోషే ఆయన ఉగ్రతనుండి ఇశ్రాయేలీయులను కాపాడమని దేవుని వేడుకొనినాడు (సంఖ్యా. 14:12; 16:21). ఈ కథలు ఒక ప్రత్యేక ఉద్దేశముతో క్రైస్తవుల కొరకు తెలియజేయబడినవి. రోమా 15:4; 1 కొరింథీ. 10:6-12; హెబ్రీ 3:7-11; 12:28, 29 చూడండి.

> *యెహోవా-నీ మాట చొప్పున నేను క్షమించియున్నాను. అయితే నా జీవముతోడు, భూమి అంతయు యెహోవా మహిమతో నిండుకొనియుండును. నేను ఐగుప్తులోను అరణ్యములోను చేసిన సూచక క్రియలను నామహిమను చూచిన ఈ మనుష్యు లందరు ఈ పదిమారులు నా మాట వినక నన్ను పరిశోధించిరి. కాగా వారి పితరులకు ప్రమాణపూర్వముగా నేనిచ్చిన దేశమును వారు చూడనే చూడరు, నన్ను అలక్ష్యము చేసినవారిలో ఎవరును దానిని చూడరు* సంఖ్యా. 14:20-23

మానవ జాతిని సృజించుటలో దేవుని ఉద్దేశమునకు సంబంధించి లేవీయ యాజకత్వపు విలువను అర్థము చేసికొనుటే ఈ పాఠము యొక్క ఉద్దేశము. "తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు....వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు" దేవుడు ప్రజలందరిని సృష్టించినాడు. దేవుని ప్రధాన కదలికలన్ని ప్రజలు దేవుని ప్రేమించుట నేర్చుకొనుటకు సహాయపడుటకే (రోమా 8:28, 29; 2 పేతురు 3:9). "అనేక కుమారులను మహిమకుతెచ్చు" హెబ్రీ. 2:10 యేసు పాత్రలో లేవీయ యాజకత్వము భాగమైయున్నదా? గలతీ. 4:1-7లో లేవీయ యాజకత్వపు విలువను గూర్చి మరియు మోషే నాయకత్వము ద్వారా దేవుని పనిని గూర్చి అపొస్తలుడైన పౌలు యొక్క సంక్షేప వాక్యమును దయచేసి చదవండి. యూదులకు సహాయపడుటకు లేవీయ యాజకత్వమును ప్రతిష్టించుటకు దేవుడెలా కదలినాడో ఈ లేఖనము వివరిస్తుంది, అయితే అన్యుల సంగతేమిటి? అవును, అన్యులను గూర్చికూడ (రోమా 3:29-31).

అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనందు అన్యులకు ఆశీర్వాదములు వాగ్దానము చేయబడినవి (ఆది. 12:3; హోషేయ 1:10). ఇశ్రాయేలీయులు, వారి కొరకు మరియు లోకములోని ప్రజలందరి నిరీక్షణ కొరకు దేవుని బలమైన హస్తము ద్వారా ఐగుప్తులోని బానిసత్వము నుండి రక్షింపబడవలెను. "అబ్రాహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు- సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే-నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు." గలతీ. 3:16. "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామ మునసే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్య బడిన మరి ఏ నామమున రక్షణపొందలేము అనెను" అపొ. కార్య. 4:12. ఆదాము నుండి క్రీస్తు వరకు విశ్వాసము ద్వారా జీవించిన ప్రజలందరు ఈ వాక్యములో ఉన్నారు. క్రీస్తునందు ఆత్మసంబంధమైన ఆశీర్వాదములన్ని ఆయన క్రైస్తవులకు ఇవ్వకముందు దేవుని నిబంధనలలో వాగ్దానము చేసిన వాటిని వారు పూర్తిగా పొంద లేదు (ఎఫెసీ. 1:3; హెబ్రీ. 11:39, 40).

ఈ పాఠములో మన చివరి అంశముగా లేవీయ యాజకత్వపు విలువను గూర్చి "సాక్ష్యపు గుడారము" లోపలి బయటి చర్యను, జాగ్రత్తగా ఆలోచించవలసియున్నది. సాక్ష్యపు గుడారము మరియు దాని సమస్త వస్తు సామాగ్రి యొక్క గుర్తింపు మరియు ప్రత్యేక నిర్మాణము కొరకు నిర్గమ. 36 అధ్యా. నుండి 38 అధ్యా. వరకు చూడండి. సాక్ష్యపు గుడారము యొక్క మోషే నిర్మాణమునందు క్రైస్తవుల స్థిరమైన ఆసక్తికి కారణము, అది, యేసు మనప్రధాన యాజకుడుగా పరలోకములో మనకెలా సేవ చేస్తాడో, తెలుపు ఛాయయైయున్నది.

> *మోషే గుడారము అమర్చబోయినప్పుడు-కొండమీద నీకు చూపబడిన మాదిరి చొప్పున సమస్తమును చేయుటకు జాగ్రత్తపడుము అని దేవుని చేత హెచ్చరింపబడిన ప్రకారము వస్తువుల ఛాయా రూపకమైన గుడారమునందు సేవచేయుదురు* — *హెబ్రీ. 8:5*

దేవుడు వారికి నీతిని గూర్చి బోధించుచుండగా 40 సం॥ల అరణ్య ప్రయాణ కాలములో ఇశ్రాయేలీయుల పాళెము మధ్యన ప్రత్యక్ష గుడారము లేవీయుల ద్వారా నిర్వహించబడినది (సంఖ్యా. 18:1-32). అహరోను ఇశ్రాయేలీయుల కొరకు బంగారు దూడను నిర్మించిన సమయములో లేవీయులు దేవుని కొరకు మోషేతో నిలబడుట వలన, మోషే "నేడు యెహోవా మిమ్మును ఆశీర్వదించునట్లు మీలో ప్రతివాడు తన కుమారుని మీద పడియేగాని తన సహోదరుని మీద పడియేగాని యెహోవాకు మిమ్మును మీరే ప్రతిష్ఠ చేసికొనుడనెను" నిర్గమ. 32:29. లేవీగోత్రములోని అహరోను సంతతినుండి ప్రధాన యాజకులు ఎన్నుకొనబడినారు (సంఖ్యా. 20:22-26). "అది నీకును నీతోపాటు నీ సంతతికిని" అని చెప్పిన దేవుని నిత్య నిబంధన ప్రకారము వారు జీవించిరి (సంఖ్యా. 18:19). సంఖ్యా. 18:8-24లో ఈ నిత్యనిబంధన వివరించబడి నది. అహరోను అతని నలుగురు కుమారులు మొదటి యాజకులు; అయినప్పటికి, నాదాబు, అబీహులు అన్యాగ్నిని అర్పించుటవలన దేవుని యొద్దనుండి అగ్ని వచ్చి వారిని దహించివేసెను (లేవీయ. 8:30; 9:1-24; 10:1-3). సాక్ష్యపు గుడారపు సేవల ద్వారా దేవుని సమీపించు ప్రజలకు ఈ యాజకులు సేవచేసిరి, అయితే, అహరోను ప్రధానయాజకుడిగా ఉండి ప్రాయచ్చిత్తార్థ దినమున అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించేవాడు (లేవీయ. 16:1-22; హెబ్రీ 9:1-10).

"రెండవ సంవత్సరము మొదటి నెలలో మొదటి దినమున మందిరము నిలువ బెట్టబడెను," గుడారము దానిలోని వస్తువులు ఉంచిన తరువాత, "అప్పుడు మేఘము ప్రత్యక్షపు గుడారమును కమ్మగా యెహోవా తేజస్సు మందిరమును నింపెను." నిర్గమ. 40:17, 34. "సాయంకాలము మొదలుకొని ఉదయము వరకు అగ్ని వంటి ఆకారము మందిరము మీదనుండెను. నిత్యము అలాగే జరిగెను. మేఘము మందిరమును కమ్మెను; రాత్రియందు అగ్నివంటి ఆకారము కనబడెను" సంఖ్యా. 9:15, 16. ఆత్మయై యున్న దేవుని చూచుటకు వారి "విశ్వాస ద్వారము" తెరచుటకు చాలినంత విశ్వాసము లేని ఇశ్రాయేలీయుల కొరకు దేవుడు సిద్ధపరచిన ప్రణాళిక ఇది (యోహాను 4:21-24; అపొ. కార్య. 14:27). దేవుని రాజ్యముపై రాజుగా సొలొమోను పాలిస్తున్నకాలములో ప్రత్యక్ష గుడారమునకు బదులు మందిరము కట్టబడినది (1 రాజులు 6:14; 8:1-13). అన్యుల ద్వారా దేవుని రాజ్యము వారిలో చూడబడునట్లు, వారి పాపములు కడిగివేసి కొనుటకు, ఇశ్రాయేలీయుల కొరకు దేవుడు చేసిన ఏర్పాటు ఇది.

దేవుడు పస్కా, ప్రాయచ్చిత్తార్థములాంటి అనేక ఆత్మీయ కార్యక్రమములను సిద్ధపరచినాడు. ఈ ప్రత్యేక ప్రాయచ్చిత్తము జాతిమొత్తము యొక్క పాపముల కొరకు అయి ఉన్నది (లేవీయ. 16:34). "సంవత్సరమునకు ముమ్మారు మీరు నాకు పండుగ నాచరింపవలెను" నిర్గమ 23:14-17 చూడుము. లేవీయ. 23:1-44లో ఈ పండుగల జాబితాను చూడుము. వివిధ రకములైన అనేక కార్యక్రమములలో వారి దశమ భాగములతో కలిపి వారి స్వంత సంపాద్యమునుండి ఇచ్చువారుగా ఉండాలని ఇశ్రాయేలీయులు బోధింపబడినారు. "ప్రతి సంవత్సరమున నీ విత్తనముల పంటలో దశమ భాగమును అవశ్యముగా వేరుపరచవలెను" ద్వితి. 14:22, 28, 29.

క్రైస్తవులు, లేవీయ యాజకత్వకాలమును గురించి (ముఖ్యముగా అరణ్య ప్రయా ణములలో) ధ్యానించుటలో ఒక ప్రయోజ నము, "వాస్తవ కాలము"లో దేవుడు ప్రజలతో పనిచేయుట చూచుట కొరకైనది. ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రము లేని భక్తిహీనులైనప్పటికి; దేవుడు తన నిబంధనలకు స్పందించువారినందరిని సాతాను నుండి తిరిగి పొందుటకు తన శక్తిని, జ్ఞానమును వినియోగించినాడు. పరిశుద్ధుడైన దేవునికి, చెడుకు బదులు మంచిని ఎన్నుకొను బాధ్యత కలిగియుండి, మంచేమిటో ఎరుగని మానవులకు మధ్య కలయిక ఒక వింతైన కలయిక. యాకోబు పండ్రెండు మంది కుమారులు ఐగుప్తునకు వలసవెళ్ళిన తరువాత, వారి నాయకులు, తలి

దండ్రులు మంచి చెడుల మధ్య వివేచనను వారి పిల్లలకు నేర్పించుటలో తప్పిపోయి నారు (హెబ్రీ 5:14). మరియొక సారి దేవుడు ఎదురుతిరిగిన వేలమంది ఇశ్రాయే లీయులను తొలగించుట ద్వారా "వాగ్దాన పిల్లలు"గా ఉండగోరు వారిని రక్షించుట మనము చూడవచ్చును (నిర్గమ. 32:28; లేవీ. 10:1; సంఖ్యా. 11:1-3, 33, 34; 14:29; 16:31-35; 25:1-9). లేవీ. 26:1-46లో దేవుని దీర్ఘకాల బహుమతులు, శిక్షలను దయచేసి గమనించండి.

ఈ పాఠములో, ఇశ్రాయేలీయులతో దేవుని కథలోని ప్రారంభ ముఖ్యాంశము లను మాత్రమే స్పృజించుట జరిగినది. కథ చెప్పటము లక్ష్యము కాదు, గాని మన కొరకైన దేవుని ఈ ప్రధాన కదలికలోని విలువను అర్థము చేసికొనుట ముఖ్యము. తన కుమారులుగా "వాగ్దాన పిల్లల"తో రూపింపబడిన నిత్య కుటుంబము కలిగి యుండు ఆయన ఉద్దేశమును నెరవేర్చుటకు అవసరమైన దానిని అందించుటకు, "యెహోవా హస్తము కురచ కాలేద"ను విశ్వాసము క్రైస్తవులు కలిగియుండవలసిన అవసరమున్నది.

> *కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించు టకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను. ఏలయనగా ఆయన ఎంత మాత్రమును దేవదూతల స్వభావము ధరించుకొనక, అబ్రాహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు.* హెబ్రీ. 2:11-16

ఈ పాఠములో, ఇశ్రాయేలీయులు దేవుని గొప్ప రాజ్యముగా ఉండునట్లు బానిసలు అను వారి స్థాయినుండి "వాగ్దాన పిల్లలు"గా ఉండుటకు అబ్రాహాము సంతానమునకు దేవుడెలా సహాయము చేస్తున్నాడో మనమర్థము చేసికొనియున్నాము. ఈనాడు కూడ అబ్రాహాము సంతానమునకు సహాయము చేయుట కొనసాగించునట్లు, క్రీస్తు నొద్దకు వారిని తీసికొనివచ్చుటకు ఇది దేవుని దీర్ఘకాలిక ప్రణాళిక. ఫిలిప్పీలో ఉన్న క్రీస్తుయేసునందలి పరిశుద్ధులకు పౌలు ఇలాచెప్పినాడు, "ఎందుకనగా శరీర మును ఆస్పదము చేసికొనక దేవుని యొక్క ఆత్మవలన ఆరాధించుచు, క్రీస్తుయేసు నందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచారించువారము" ఫిలిప్పీ. 3:3. క్రైస్తవులు "దేవుని ఇశ్రాయేలు" గలతీ. 6:16. "మన పౌరస్థితి పరలోకమందున్నది," ఎందుకంటె, "ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగాచేసెను" ఫిలిప్పీ. 3:20; కొలొస్స. 1:13.

తొమ్మిదవ పాఠములో, లేవీయ యాజకత్వకాలమునందు దేవుడు ఇశ్రాయేలీ యుల రాజ్యమును ఎలా నిర్మించినాడో చూచుటకు, అవే చారిత్రాత్మక ఏర్పాట్లు ఉపయోగించబడినవి.